క్లుప్తంగా

భూముల రీ సర్వేలో జాగ్రత్తలు పాటించాలి



పోలకల్‌లో భూ రీ సర్వేపై సూచనలు చేస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్

సి.బెళగల్: జగనన్న శాశ్వత భూ హక్కు – భూ రక్ష పథకంలో భాగంగా నిర్వహిస్తున్న భూముల రీ సర్వేలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది జాగ్రత్తలను పాటించాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ సూచించారు. గురువారం మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన భూముల రీ సర్వే పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే అంశాలపై రెవెన్యూ అధికారులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మండల రైతులు, ప్రజలు భూముల రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని, సర్వేతో స్థలాలకు సమస్యలు లేకుండా ఉంటుందన్నారు. రైతులు సర్వేకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ శేషఫణి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



ఈర్లదిన్నెలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న డీఎల్‌పీఓ తిమ్మక్క, అధికారులు

సి.బెళగల్: ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీఓ తిమ్మక్క సూచించారు. ఆమె గురువారం ఎంపీడీఓ రాముడు, ఈఓఆర్డీ సందీప్‌తో కలిసి మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలో పర్యటించి, గ్రామ పరిశుభ్రత, సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డెంగ్యూ లక్షణాలున్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితిపై వాకబుచేశారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య రక్షణ చర్యలు, వ్యాధుల నివారణ, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సర్పంచ్ పెద్దక్కకు సూచించారు. అబెట్ (దోమ లార్వా నియంత్రణ మందు) మందును పిచికారి చేయించి, వేస్ట్ ఆయిల్ బాల్స్‌ను మురికి కాలువల్లో వదిలారు. సబ్ మలేరియా అధికారి కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి సైపుల్లాబేగ్ ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

గూడూరు: అంగన్ వాడీల సమస్యల సాధనకై ఈ నెల 10, 11 తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జే.మోహన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో అంగన్ వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు భారీగా పెరుగుతున్నా అంగన్ వాడీల వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ నాయకులు సుహాసిని, సుజాత, సునంద, సుబ్బమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాణ్యం : మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో జేఈ సుందర్‌రాజ్ గురువారం తెలిపారు.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

సచివాలయం పరిశీలన

పాణ్యం : మండల పరిధిలోని కౌలురు గ్రామంలోని సచివాలయాన్ని జిల్లా అలెస్కో కో ఆర్డినేటర్ రఘురామ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. వలంటీర్లు లాగిన్‌లో ఎడ్యుకేషన్ సర్వేస్ ఆఫ్‌లో నమోదు చేసిన విధానంపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 కోటయ్య, శివసాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన



అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

సి.బెళగల్: ప్రజల భాగస్వామ్యంతోనే దోమల వల్ల వచ్చే వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందని సి.బెళగల్ పీహెచ్‌సీ డాక్టర్ మిథున్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ నుంచి బస్టాండ్ వరకు డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి దోమకాటుతో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలపై వైద్యులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు దోమల వ్యాప్తి నియంత్రణలో భాగస్వాములు అయితేనే వ్యాధులను ఎదుర్కొనడం సాధ్యమవుతుందన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టాలని, అలాగే నీటి వృధాను నియంత్రించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయుష్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

కష్టాలు తప్పాయి



నాపేరు పెద్ద మాణిక్యం. మాది సి.బెళగల్ మండలం కొండాపురం గ్రామం. గతంలో మాకు ఏవైనా పనులు కావాలంటే మండల ఆఫీస్‌లకు వెళ్లవలసి వచ్చేది. మండల కేంద్రంలో సార్‌వాళ్లు ఎక్కడ ఉంటారో కూడా తెలియకుండా చాలా ఇబ్బందులు పడేవాళ్లం. ఏదీ ఎక్కడ, ఎవ్వరు ఇస్తారో తెలిసేది కాదు. కానీ ఇప్పుడు అలాంటిది ఏమీ లేకుండా వలంటీర్ ఇంటివరకే వచ్చి అన్ని రాసుకుని, ఆధార్ కార్డులు, దరఖాస్తు మాతో తీసుకుని మాకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను ఉచితంగా ఇచ్చారు. మాకు అన్నీ కష్టాలు తప్పాయి.

ఒక్క రోజులోనే సర్టిఫికెట్



నాపేరు కురువ హనుమంతు. నేను సి.బెళగల్ మండలం ముడుమాల గ్రామంలో నివాసముంటాను. మేము ఈరోజు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఒకప్పుడు ఎంత ఖర్చు పెట్టినా సమయానికి సర్టిఫికెట్లు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ప్రభుత్వం వలంటీర్లు, సచివాలయాలతో మా ఇళ్ల వద్దకే వచ్చి, అవసరమైన ప్రభుత్వ పథకాలను, పనులను చేసి పెడుతున్నారు. ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమంలో మేము దరఖాస్తు చేసుకున్న ఒక్కరోజులోనే ఎలాంటి డబ్బులు తీసుకోకుండా సర్టిఫికెట్లు ఉచితంగా ఇచ్చారు.

జగనన్నతోనే జనరంజక పాలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే కాటసానిని ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధురాలు కమ్మరి జయలక్ష్మమ్మ

పాణ్యం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. పాణ్యంలోని తెలుగుపేట, రచ్చకట్ట, పాన్ చావిడి, చెన్నకేశవస్వామి ఆలయ వీధుల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ నాలుగేళ్ల పాలనలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధికి బాటలు వేసినట్లు వివరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువ చేసి గ్రామంలోనే అన్ని సేవలందిస్తున్నారని కొనియాడారు. స్థానిక పోస్టాఫీసు ఎదురుగా ఓ ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యేను వృద్ధురాలు కమ్మరి జయలక్ష్మమ్మ ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యే మూఖాన్ని నిమురుతూ 'ఎలా ఉన్నావు నాయనా.. ఎన్నాళ్లైంది నిన్ను చూసి.. నా ఇంటికి రావడం ఆనందంగా ఉంది' అంటూ ముచ్చటించారు. ఎమ్మెల్యే ఆమెను పింఛన్ సక్రమంగా వస్తుందా అని అడగ్గా ప్రతినెలా 1వ తేదీన ఇంటికే తెచ్చి ఇస్తున్నారని సంతోషంగా బదులిచ్చింది.

కల్లూరు: కల్లూరు అర్బన్ 29వ వార్డులోని సప్తగిరి నగర్, సాయినాథ్ కాలనీలో గురువారం సాయంత్రం స్థానిక కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ బుక్‌లెట్లను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్లు లక్ష్మీకాంతరెడ్డి, నారాయణరెడ్డి, నాగలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

జల్లెడ పట్టి మరీ అర్హులందరికీ పథకాలు

పాణ్యం: రాష్ట్రంలో అర్హత కలిగిన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అందకుండా మిగిలిపోరాదనే ఉద్దేశంతో ఈ నెల 1 నుంచి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సచివాలయం–3 పరిధిలో మొత్తం 1153 కుటుంబాలకుగాను 938ని సర్వేచేసినట్లు చెప్పారు. సర్వే కాని కుటుంబాలు 215 ఉండగా 517 మందికి టోకెన్లు అందించి 508 ధ్రువపత్రాలు మంజూరుచేసినట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అందించారు. మాజీ జెడ్పీటీసీ సద్దల సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, జెడ్పీటీసీ గోకుల్‌రెడ్డి, నాయకులు సుమంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, జాకీర్ ఉసేన్, మేకల పల్లవి, పాలం చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

నన్నూరులో 1422 మందికి ధ్రువపత్రాల మంజూరు

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎంపీడీఓ శివనాగప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డితో పాటు, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడు, సింగిల్ విండో చైర్మన్ దారం రఘురామిరెడ్డి, సర్పంచు గజ్జి బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నన్నూరు గ్రామ సచివాలయం–1 పరిధిలో 654, సచివాలయం–2 పరిధిలో 768 చొప్పున మొత్తం 1422 ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. సొంతిల్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లోగా పట్టాలు మంజూరు చేస్తామన్నారు. తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఈఓఆర్డీ సుబ్బరాయుడు, ఎంపిటీసీలు ఫాతిమ, కుసుమలత, గఫార్, అంజి, పందిపాడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సుంకేసులలో గడప గడపకు మన ప్రభుత్వం

కర్నూలు (న్యూటౌన్): ఈ నెల 7వ తేదీన శుక్రవారం కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కర్నూలు ఎంపీడీఓ కేఏ ఆజాం ఖాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరవుతారని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

18న కర్నూలు మండల సర్వసభ్య సమావేశం

కర్నూలు (న్యూటౌన్): ఈ నెల 18న ఉదయం 11 గంటలకు కర్నూలు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన కర్నూలు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కేఏ ఆజాంఖాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ ప్రత్యేక అధికారి, కర్నూలు ఎంపీ డాక్టర్ సింగరి సంజీవ్‌కుమార్, కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని అధికారులు, జెడ్పీటీసీ ఎంపీటీసీలు హాజరవుతారని తెలిపారు. మండల పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన పనులు, ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు వెల్లడించారు.

కేసీ కాల్వకు నీరు విడుదల

గూడూరు: సుంకేసుల డ్యామ్ నుంచి కర్నూలు నగర ప్రజలకు తాగునీటి అవసరాల నిమిత్తం 189 క్యూసెక్కుల నీటిని కేసీ కెనాల్‌కు విడుదల చేసినట్లు గురువారం డ్యాం అధికారులు తెలిపా రు. ఇన్‌ఫ్లో నిలిచి పోయిందని, డ్యాంలో 0.954 టీఎంసీల నీరు నిల్వ ఉందని వారు పేర్కొన్నారు.

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి



మాట్లాడుతున్న కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్

కర్నూలు (న్యూటౌన్): జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనను పకడ్బందీగా రూపొందించాలని కర్నూలు ఆర్డీఓ, ఎలక్షన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సి.హరిప్రసాద్ ఆదేశించారు. గురువారం జెడ్పీలోని కర్నూలు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బూత్ లెవల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ.. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి ఫారం –6, 7, 8ఏ లకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే విచారణ చేపట్టి అర్హులను జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలన్నారు. వచ్చే జనవరి 5న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తామన్నాను. కర్నూలు అర్బన్ తహసీల్దార్ విజయశ్రీ, రూరల్ తహసీల్దార్ ఆర్.శివరాముడు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: ఏ ఒక్క ఓటరూ తన హక్కు కోల్పోకుండా ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ బీఎల్వోలను ఆదేశించారు. గురువారం కోడుమూరు ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ జయన్న అధ్యక్షతన ఓటరు జాబితా సవరణలపై బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు వాకబు చేయాలని, చనిపోయిన ఓటర్లను, డబుల్ ఎంట్రీలను జాబితా నుంచి తొలగించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల డీటీ ప్రవీణ్‌కుమార్, కోడుమూరు డీటీ రామాంజినేయులు, సూపర్‌వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

సి.బెళగల్: గ్రామాలలోని బీఎల్వోలు కొత్త ఓటరు నమోదును పకడ్బందీగా చేపట్టాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో తహసీల్దార్ శేషఫణి, డీటీ కృష్ణమూర్తితో కలిసి ఓటరు నమోదు, ఎన్నికల అంశాలపై మండలంలోని 49 మంది బీఎల్వోలకు అవగాహన కల్పించారు. ఓటరు ఫారం – 6, 6ఏ, 7, 8లపై ఎలక్షన్ డీటీ ప్రవీణ్‌కుమార్ వివరంగా తెలియజేశారు. మరణించిన వారి ఓటు హక్కు తొలగింపుపై శ్రద్ధ చూపాలని, ఓటర్ల జాబితాలో మార్పు, చేర్పుల నివేదికలను ఉన్నతాధికారులను సకాలంలో అందజేయాలని మండల గణాంకాధికారి ఆదినారాయణ సూచించారు.

గూడూరు: ఓటరు జాబితా సవరణపై గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో గూడూరు, కోడుమూరు, సి.బెళగల్, కర్నూలు రూరల్ మండలాలకు చెందిన బీఎల్ఓలకు ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ పాల్గొని.. తప్పులేని ఓటరు జాబితా రూపొందించడంపై పలు సూచనలు చేశారు.

మాది చేతల ప్రభుత్వం

- ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన ఘనత జగనన్నదే...
- ప్యాలకుర్తిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధాకర్



అంబేద్కర్‌నగర్‌లో లబ్ధిదారురాలికి కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కోడుమూరు రూరల్ : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని..చేతల ప్రభుత్వమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని ప్యాలకుర్తిలో ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ జయన్నల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 1,086 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు, కౌలు కార్డులను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన వలంటరీ, గ్రామ సచివాలయ వ్యవస్థను హేళన చేసిన చంద్రబాబే నేడు ఆ వ్యవస్థను ఎంతో గొప్పగా మెచ్చుకుంటున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన ఘనత సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శరభయ్య, డిప్యూటీ తహసీల్దార్ రామాంజినేయులు, జేసీఎస్ మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, నాయకులు సులేమాన్, సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాలచుట్టూ తిరగాల్సిన పనిలేదు

కర్నూలు (న్యూటౌన్): ప్రజలు సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, జగనన్న సురక్షలో వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నామని కోడుమూరు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం సాయంత్రం కర్నూలు 38వ వార్డు అంబేడ్కర్‌నగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ద్వారా 516 మందికి కుల, ఆదాయ, మ్యారేజ్ సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గిప్సన్, సాంబశివరావు, సచివాలయ కన్వీనర్లు కరీముల్లా, ముజమ్మిల్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. కె.నాగలాపురంలో గురువారం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజమ్మ, ఎంపీడీఓ మాధవీలత, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

గూడూరు: జగనన్న సురక్ష ద్వారానే పేదలకు లబ్ధి చేకూరుతుందని నగర పంచాయతీ వైస్ చైర్మన్ పీఎస్ అస్లామ్ అన్నారు. గురువారం పట్టణంలోని సచివాలయం–3 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ కార్యక్రమంలో ధ్రువ పత్రాలు అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్–2 బోయ లక్ష్మన్న, మెప్మా సీఎంఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

కర్నూలు (న్యూటౌన్): కులం, మతం, పార్టీ చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ–2 నెహమ్యా, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారురాలికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

సులభంగా ధ్రువీకరణ పత్రాలు



సల్కాపురంలో లబ్ధిదారునికి ధ్రువీకరణ పత్రమిస్తున్న డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ శారద



బూజునూరులో ధ్రువపత్రాలు అందిస్తున్న నాయకులు, అధికారులు

కల్లూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు సులభంగా ధ్రువీకరణ పత్రాలు అందుతున్నాయని కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి (డీఎల్‌డీఓ) బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ బోయ శారద అన్నారు. గురువారం కల్లూరు మండలం సల్కాపురం, ఉలిందకొండ గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సల్కాపురం గ్రామంలో 350, ఉలిందకొండ సచివాలయం–2 పరిధిలో 245 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు అధికారులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ రమణమూర్తి, తహసీల్దార్ టీవీ రమేష్ బాబు, ఈఓఆర్డీ రవికిషోర్, డిప్యూటీ తహసీల్దార్ గిరికుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు మద్దిలేటి, మదన్‌గోపాల్‌రెడ్డి, కర్నూలు 26వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

గడివేముల: దళారుల ప్రమేయం లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని బూజునూరు సర్పంచ్ యేలంపల్లె రాములమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని బూజునూరు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 547 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఏఓ హేమసుందర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివరామిరెడ్డి, రఘుమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న క్షయ వ్యాది నిర్మూలన అధికారి కామేశ్వరప్రసాద్

గూడూరు: క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమేనని ఆ విభాగం జేడీ డాక్టర్ కామేశ్వరప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను జేడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ ప్రాణాంతక జబ్బు కాదని, వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధి నుంచి బయటపడవచ్చన్నారు. ఆయన వెంట డాక్టర్ భాస్కర్, డాక్టర్ నాగప్రసాద్‌బాబు, డీపీఎంఓ నారాయణ, స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

బొలెరో ఢీకొని వ్యక్తి మృతి

గూడూరు: పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గురువారం రాత్రి బొలెరో వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందాడు. కర్నూలు నుంచి పోలకల్లుకు వెళ్తున్న బొలెరో వాహనం పట్టణానికి చెందిన ఏబురాజు (26)ను ఢీ కొట్టింది. గాయపడ్డ అతడిని కుటుంబీకులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

కోలుకోలేక మహిళ మృతి

కల్లూరు: కల్లూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన పి.లక్ష్మిదేవి (57) ఆస్పత్రిలో చికిత్స పొందుతు కోలుకోలేక మృతిచెందింది. ఉలిందకొండ ఎస్ఐ నల్లప్ప తెలిపిన వివరాలు.. బొల్లవరం గ్రామానికి చెందిన పి.చిన్నయ్య, పి.లక్ష్మిదేవి దంపతులు కుటుంబ విషయంలో గత నెల 30న గొడవ పడ్డారు. మాట మాట పెరిగడంతో క్షణికావేశంలో చిన్నయ్య భార్య తలపై కర్రతో కొట్టాడు. తలకు రక్త గాయమైన లక్ష్మీదేవిని కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడినుంచి ఈ నెల 3న కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. కోలుకోలేక లక్ష్మీదేవి బుధవారం రాత్రి మృతి చెందింది. కుమారుడు పి.రమేష్‌నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టీకాతో రేబిస్ నుంచి రక్షణ



పెసరవాయిలో కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్

గడివేముల: రేబిస్ నుంచి సంపూర్ణ రక్షణ పొందాలంటే టీకాయే మార్గమని పెసరవాయి పశువైద్యశాల వైద్యుడు బాబా ఫక్రుద్దీన్ అన్నారు. గురువారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు టీకా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా పశువైద్యశాలల్లో సరిపడా టీకా నిల్వలు ఉన్నాయని, యజమానులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రీసర్వేతో భూ వివాదాలకు చెక్



తడకనపల్లె గ్రామంలో రీసర్వే ప్రారంభిస్తున్న తహసీల్దార్ రమేష్‌బాబు

కల్లూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల ఉపయోగం కోసం జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష పథకం తీసుకువచ్చిందని తహసీల్దార్ టీవీ రమేష్ బాబు అన్నారు. గురువారం తడకనపల్లె గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటికే పందిపాడు గ్రామంలో భూముల రిసర్వే కార్యక్రమం పూర్తయిందన్నారు. రీసర్వేతో రైతులకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో గోకారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఓర్వకల్లు: గర్భిణులు పౌష్టికాహారాం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రిన్సిపాల్ వసంత కుమారి అన్నారు. గురువారం మండలంలోని నన్నూరు గ్రామంలో గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థులు గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గర్భస్థ సమయం నుంచి బిడ్డ ఎదుగుదల, చలనం, తల్లీబిడ్డకు కావల్సిన పౌష్టికాహారం ఎంత నిష్పత్తిలో తీసుకోవాలనే అంశాలపై వివరించారు. అనంతరం గర్భిణులకు గుడ్లు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లు టి.శిరీష, సురేఖ, వై.శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వండి

కర్నూలు(రాజ్‌విహార్): ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చేందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రోడ్డు రవాణా సంస్థ కర్నూలు–2 డిపో మేనేజర్ సర్దార్ హుసేన్ అన్నారు. గురువారం ఆయన డ్రైవర్లకు సురక్షిత ప్రయాణాలపై అవగాహన కల్పించారు. వర్షాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, ఇలాంటి వాటి నుంచి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సురక్షిత ప్రయాణికులే ఆర్టీసీ లక్ష్యమని, అందుకు అనుగుణంగా పనిచేసి ప్రయాణికుల మన్ననలు పొందాలని సూచించారు.

నేడు ఆర్ కొంతలపాడు, బసాపురంలో 'జగనన్న సురక్ష'

కర్నూలు (న్యూటౌన్): ఈ నెల 7వ తేదీన శుక్రవారం కర్నూలు మండలం ఆర్ కొంతలపాడు, బసవాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కర్నూలు ఎంపీడీఓ కేఏ ఆజాంఖాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరవుతారన్నారు. మండల పరిధిలోని అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింట్ ఇ.సుదర్శన తండ్రి వెంకటరాముడు ది.05-07-2023 బుధవారము నాడు కర్నూలు జిల్లా నాగలాపురం దగ్గర మోటార్ సైకిల్ మీద వెళుతుండగా క్రింద షెడ్యూలు ప్లాట్ లింకు డాక్యుమెంట్ జారి పడి పోయినది డాక్యుమెంట్ నం. 11679/2006 కర్నూలు SRO లో ఎం.రాజేశ్వరి పేరు మీద రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ దొరికిన వారు క్రింది అడ్రసు కు తెలుపగలరు.

మద్దెల శ్రీనివాస రెడ్డి, న్యాయవాది, కర్నూలు. సెల్. 9848896427